ANDHRA BHOOMI

ఉదయం ★★

Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విదేశాలలో
సంవత్సరానికి	రు.28–00	28–00	35–20
అర్ధ సంవత్సరానికి	రు.12–00	15–00	18–60
మూడు నెలలకు	రు. 6–25	8–00	9–80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబులుయల్ 9వ అం॥ వరకు కాలం అం॥ కి	4–00
కంట్రాక్టు 100 అం॥ 15 నెలలకు ,,	3–00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు ,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4–00

సంపుటి 4 : సంచిక 104 * సికిందరాబాద్ 16-1-1964 గురువారం * 6 పేజీలు : 7 నయా పైసలు

ANDHRA PRADESH STATE INFORMATION CENTRE HYDERABAD

110825

కలకత్తాలో ప్రశాంత పరిస్థితి

తూర్పు పాకిస్తాన్‌లో పాతకలహాల పునః ప్రజ్వలన

కలకత్తా, జనవరి 15 (పి.టి.ఐ)

తూర్పు పాకిస్తాన్‌లోని బాఖాయన్ గంజ్, ఢాకాలలో తిరిగి అల్లర్లుచెలరేగినట్లు వచ్చిన వార్తలు తమకు "ఆందోళన" కలిగించాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేటి రాత్రి ఇక్కడ తెలిపారు.

ఈ విషయంలో ఇంకెట్టి వివరాలు లేనందువల్ల ఇప్పుడు తాను ఇంతకంటె ఎక్కువేమీ చెప్పజాలనని పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన అన్నారు. "ఈ వర్తమానం ఆందోళన కరంగాఉన్నదని మాత్రమే చెప్పగలను" అని ఆయన అన్నారు.

గత కొద్దిరోజులలోనూ భారత ముస్లింలు "వేలాదిమంది" తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించారనే పాకిస్తాన్ రేడియో వార్త ప్రస్తావిస్తూ, "అల్లర్లు ప్రారంభమైన బాటసుండి వాడియా, 24 పరగణాల జిల్లాలనుండి 271 మంది వెళ్ళారు" అని ఆయన తెలిపారు.

నగరంలో అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ గుర్తించిన పి బృంది రాకపోకలగురించి ప్రశ్నించగా "దాని పై ఎట్టి వర్తమానమేదీ లేదు. మాఅనుమతిలేనిదే ఆయన (పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్) ఢిల్లీకి వెళ్ళజాలడు" అనిమాత్రం, సేన్ సమాధానమిచ్చాడు.

బస్సులు, ట్రాముల రాకపోకలు తిరిగి ప్రారంభం

"ఆశ్రయం" కోల్పోయినవారి పునరావాసానికి ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసే సూచన

కలకత్తా, జనవరి 15 (పి టి ఐ)

కలకత్తాలోను సంఘర్షణలు చెలరేగిన రాష్ట్రంలోని తదితర ప్రాంతాలలోనూ పరిస్థితి కొంత మెరుగుపడగా పునరావాస సహాయ కార్యక్రమాన్ని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మరింత తీవ్రంచేసింది.

అల్లర్లు జరిగినకారణంగా ఇళ్ళువదలి పోయిన వారిలో అధికసంఖ్యలో తిరిగి నేడు తమ స్వగృహాలకు చేరుకోవడం ప్రారంభించారు.

మధ్య కలకత్తాలోని మూచిపారా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో విడిసిన పెక్కుమంది నిర్వాసితులు రేపు తమ స్వగృహాలకు వెళ్ళకూడదని ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ ప్రకటించారు.

"శీఘ్రగతిన మామూలు పరిస్థితి నెలకొంటున్నదని శ్రీ సేన్ అన్నారు ఈ అల్లర్లు జరగడానికి పూర్వం ఉన్న పరిస్థితిని తిరిగి నెలకొల్పడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదనీ, పునరావాస సౌకర్యాలకల్పనపై కేంద్రప్రభుత్వం తన కృషిని కేంద్రీకరించినదనీ ఆయన తెలిపారు.

గృహాలకు వీడవలసివచ్చినవారు తిరిగి పాత ఇళ్ళలో నే ఉండడానికి రక్షణ కల్పించే నిమిత్తం ఆర్డినెన్స్ రూపొందించామనీ దానిపై గవర్నర్ సంతకం మాత్రం చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

నేటి ఉదయం 7గంటల నుండి నేటి గంటలపాటు కర్ఫ్యూ సడలించడాన్ని అనుసరించి అన్నిమార్గాలలో ట్రాములు, బస్సుల రాకపోకలు పునఃప్రారంభం కావడంతో పరిస్థితి మెరుగుపడిన చిహ్నాలు కనిపించాయి.

జాయంత్రం 6గంటల నుండి ఉదయం 7గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుందని పత్రికా ప్రకటన జారీచేసారు. ఒక్క ప్రాంతంలో మాత్రం రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటలవరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

గృహదాహాలు దౌర్జన్యాలు, దొంగతనాలు వివరాలవంటి సంఘటనలు కొన్ని చెదురుమదురుగా జరిగినప్పటికీ మొత్తం మీద రాష్ట్రంలోను, నగరంలోనూ కూడా పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

వాటర్ గుండ్, మాణిక్యతల పోలీస్ ప్రాంతాలలో కాలుగు సంఘటనలు జరిగినట్లు శ్రీ పి. సి. సేన్ తెలిపారు ముస్లిమ్‌వాడ నుండి కొంత మంది దుండగులు జాయ్ బాతశాలపై బాంబు విసిరిన ఫలితంగా ఒక పని వాడు గాయపడ్డాడు. ఈ సందర్భంలో పది మందిని అరెస్టు చేశారు.

ఉత్తర కలకత్తాలోని ఒక మసీదు నుండి దుండగుండు పామ్రగితో సహా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు, మసీదులోఉన్న వారిలో 12 మందిని పోలీసులు అరెస్టు చేసారు.

కలకత్తా నగరంలో నేడు కర్ఫ్యూను సడలించడం, ట్రాములు బస్సులు రాకపోకలు ప్రారంభంకావటం దాదాపు

(మిగతా 6వ పేజీలో)

బెంగాల్ కల్లోలాలలో 150 మంది మృతి

600 మందికి గాయాలు, 7000 మంది అరెస్టు: పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు శ్రీనందా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 15 (పి. టి. ఐ)

కలకత్తా, పశ్చిమబెంగాల్‌లోని తదితర ప్రాంతాలలో కొట్లాట, పోలీసులు గైకొన్న చర్యల ఫలితం 150 మంది మరణించినట్టు కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

మృతులలో 80 మంది ముస్లిములు. మిగిలినవారు ముస్లిమేతర మతవర్గాలకు చెందినవారు.

ఉభయ మత వర్గాలకుచెందిన 600 మంది గాయపడ్డారు, పోలీసులుగైకొన్న చర్యలవల్ల గాయపడ్డ 162 మందిలో అధికసంఖ్యాకులు హిందువులు గాయపడినవారిలో మిగిలిన 438 మందిలో సగం మంది కలకత్తాకు చెందినవారు. గాయపడినవారిలో 305 మంది ముస్లిములు, 133 మంది ముస్లిమేతరులు.

ప్రభుత్వం గైకొన్న తీవ్ర చర్యలను పరిస్థితి మొత్తం యేడువేల మందిని అరెస్టుచేసారని ఆయన అన్నారు, కలకత్తా నగరంలోనే 4000 మందిని అరెస్టుచేసారనీ, దాదాపుగా రెట్టింపు అయిన వారంతా ముస్లిమేతరులేనని ఆయన అన్నారు.

ప్రత్యేక విమానంలో శ్రీ నందా కేంద్రవ్యవహారాలమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న రాత్రి కలకత్తానుండి ఇక్కడకు తిరిగి వచ్చారు.

శాంతిభద్రతలపునరుద్ధరణకై గైకొన్న చర్యలు సంతృప్తికరంగా అమలు జరుగుతున్నట్టు వారు పేర్కొన్నారు. నిన్నటి దినాన తీవ్రసంఘటనలేవీ లేవని కల్లోలాలవల్ల ఇళ్ళువదలి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన అల్పసంఖ్యాకవర్గం వారు తిరిగి స్థానాలకు వస్తున్నారనీ వారికి తక్షణమే సహాయంచేసే కార్యక్రమం కూడా ప్రారంభమైనదనీ శ్రీ నందా అన్నారు

ఖుల్నాలో చెలరేగిన దౌర్జన్యకాండ వల్లనే బెంగాల్‌లో కల్లోలాలు సంభవించాయనీ, పరిస్థితిని మెరుగుపరచడానికి పాకిస్తాన్ తగు చర్యలు గైకొనగలదని ఆశిస్తున్నామనీ శ్రీ నందా అన్నారు.

కలకత్తాలో తమ సామరస్య వ్యవహారం తిరిగి నెలకొన్నదనీ, కలోలిత ప్రాంతాలలో హిందువులు ముస్లిములు పరస్పరం సహాయంచేసుకొంటూ గస్తీతిరుగుతున్నారనీ వారిద్దరూ వివరించారు.

కల్లోలాలను అణచివేసేనిమిత్తం పరిసర రాష్ట్రాలనుండి పోలీసులను, సైనికులను విమానాలలో తరలించడం జరిగిందని శ్రీ నందా పేర్కొన్నారు.

ఈ నెల 11వ తేదీన బెంగాల్ ప్రభుత్వం సైనిక సహాయాన్ని కోరినదనీ, వెంటనే అందుకు తగిన ఏర్పాటు జరిగాయనీ, పరిస్థితులు

(మిగతా 6వ పేజీలో)

శ్రీమాలికి మైసూరు యూనివర్సిటీ వైస్‌ఛాన్సెలర్ పదవి?

న్యూఢిల్లీ, జనవరి 15

కేంద్ర విద్యాశాఖ మాజీమంత్రి డాక్టర్ కె యల్. శ్రీమాలి మైసూరు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలర్‌గా నియమితులు కావచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది. వర్దా వజీర్కర్ మృతి కారణంగా మైసూరు వైస్‌ఛాన్సెలర్ పదవికి ఖాళీ ఏర్పడింది

సైప్రస్‌కు కమ్యూనిస్ట్ ప్రమాదం లేదు

గ్రీక్ ప్రతినిధి స్పష్టీకరణ

లండన్, జనవరి 15

సైప్రస్, కమ్యూనిస్ట్ స్థావరంగా మారిపోయే ప్రమాదం ఉన్నదని. టర్కీ ప్రతినిధివర్గ నాయకుడు రాఫ్ కె కాటాఫ్ చేసిన ఆరోపణలు కేవలం నిరాధారమైనవని గ్రీక్ వర్గ ప్రతినిధి ఒకరు ఖండించారు సైప్రస్‌లో కమ్యూనిస్టులకు ప్రాబల్యమేమీ లేదని ఆయన అన్నారు. టర్కీపై చర్యలే తీసుకోలేక పోతు

ఢిల్లీలో ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, జనవరి 15 (పి.టి ఐ)

పోలీసుల అధీనంలోఉన్న ఒక మేతరు మృతిపట్ల అసంతృప్తిని తెలుపుతూ ఇవ్వాళ రెండు వేలమంది ప్రదర్శకులు రాళ్ళు విసిరారు గుంపును చెదరగొట్టటానికి పోలీసులు ఇవ్వాళ బాష్పవాయుప్రయోగం చేశారు

పటేల్ నగర్ పోలీసుస్టేషన్ వెనుక రాళ్ళు రువ్విన సంఘటనపలితంగా 40 మంది పోలీసు సిబ్బంది గాయపడ్డారని పోలీసు అధికారులవల్ల తెలుస్తోంది.

గాయాలకు గురియైన పోలీసు సిబ్బందిలో నలుగురిని హాస్పిటల్ చేర్చారని అధికార ప్రకటన తెలుపుతూంది.

ఉన్నత సైనికాధికారుల మృతిపట్ల జాతీయరక్షణ మండలి సంతాపం

న్యూఢిల్లీ జనవరి 15 (పి టి.ఐ)

జాతీయరక్షణమండలి 11వ సమావేశం విజ్ఞానభవన్‌లో నేటి మధ్యాహ్నం జరిగింది ప్రధాని శ్రీ నెహ్రూ సమావేశానికి హాజరు కానందువల్ల శ్రీగుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు

నవంబర్ 9వ తేదీన గత సమావేశం జరిగినప్పటి నుండి జరిగిన సంఘటనలను సమీక్షిస్తూ, కెన్నెడీ హత్యను గూర్చి శ్రీనందా ప్రస్తావించారు విమానప్రమాదంలో పూంచ్‌వద్ద మరణించిన ఉన్నత సైనికాధికారులను గూర్చి కూడా ఆయన ప్రస్తావించారు వారి మరణం వల్ల రక్షణబలాలకు తీరని నష్టం సంభవించిందని శ్రీ నందా అన్నారు, వారి మరణంపట్ల సంతాపాన్ని తెలిపుతున్నారు

రోగులను నిర్లక్ష్యంచేసిన డాక్టర్లపై చర్యలు

శ్రీ ఎన్. సంజీవరెడ్డిహామీ

హైదరాబాద్, జనవరి 15 ఎ. ఎస్ ఎస్.

వైద్య శాఖాధికారులు రోగులను పక్షపాతంగా చూడటం లేదని చేసిన ఆరోపణల సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, అర్హమైన చర్యలు తీసుకోదలచినట్లు చిత్తూరు జిల్లాలోని మదనపల్లి జాస్పత్రిని సందర్శించిన శ్రీ నాగిరెడ్డికి వాగ్దానం చేశారని తెలుస్తోంది.

ఇవ్వాళ చేరిన అధికార వర్తమానం వల్ల చిత్తూరులోని ప్రభుత్వ వైద్యశాలలోని కొందరు వైద్య శాఖోద్యోగులను బదిలీ చేయటం వల్ల ప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నందుకు అసమ్మతిని తెలుపుతూ నిరశనప్రదర్శనాన్ని కొనసాగిస్తున్న శ్రీ ఎన్. రాధాకృష్ణయ్య, శ్రీ ఎన్. ప్రభాకరగుప్త తదితరులు, ముఖ్యమంత్రి వాగ్దానాన్ని పునస్కరించుకొని జనవరి 18 వ నిరాహారదీక్షను విరమించారని తెలుస్తుంది

హాస్పిటల్ సిబ్బందిపైన ప్రభుత్వం చర్య తీసుకొననిపక్షంలో పశ్చిమదారులు తిరిగి నిరాహారదీక్షను కొనసాగించాలని నిర్ణయించినట్టు కూడా తెలుస్తుంది.

నగరంనుండిఢిల్లీ,మద్రాసులకు సరాసరి రైలు నడిపే అవకాశం ప్రస్తుతానికి లేదట

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15

హైదరాబాద్ నుండి మద్రాసుకు, హైదరాబాద్ నుండి ఢిల్లీకి సరాసరి రైళ్ళను అధ్యతన భావిలో ప్రవేశపెట్టే అవకాశంలేదని, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్ అన్నారు.

ఆంధ్రా వాణిజ్యమండలి సభ్యులను, ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపరిశ్రమలమండలి సభ్యులను ఉద్దేశించి, శికింద్రాబాద్ స్టేషన్‌లో యీఉదయం మాట్లాడుతూ: హైదరాబాదునుండి, ఢిల్లీ, మద్రాసులకు సరాసరి రైళ్ళను ప్రవేశపెట్టాలని కోరటం సమంజసమేనని ఆయన అంగీకరించారు.

ప్రస్తుతం, మద్రాసు, ఢిల్లీ మార్గాలపై నడవగల పక్షిపట్ల అధికారులు యీ విషయాన్ని గూర్చి పరిశీలిస్తామని శ్రీ రతన్‌లాల్ అన్నారు

జంట మార్గాల కార్యక్రమం చురుకుగా సాగుతోందని, యీ జంటమార్గాల పనిఅయిన వెంటనే సరాసరి రైళ్ళను ప్రవేశపెట్టడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

హైదరాబాద్-ఢిల్లీ సరాసరి రైలును 1966 ఏప్రిల్ నుండి ప్రవేశపెట్టడానికి సాధ్యపడవచ్చునని, హైదరాబాద్-మద్రాసు సరాసరి రైలును 1965 అక్టోబరునుండి ప్రవేశపెట్టవచ్చునని ఆయన తెలిపారు.

సికింద్రాబాద్‌నుండి కెగుళూర్‌కు సరాసరి రైలు నడపడానికి 21 గంటలు పడుతోందని, దీనిని తగ్గించడానికి కృషి చేయాలని శ్రీ కె ఆర్ పట్టాభిరామ్ సూచించగా, యీ విషయాన్ని గూర్చి పరిశీలిస్తామని శ్రీ రతన్‌లాల్ అన్నారు

ప్రధాని సత్వర ఆరోగ్యాన్ని కోరుతూ సందేశాల పరంపర

న్యూఢిల్లీ, జనవరి 15 (పి టి ఐ)

ప్రధాని నెహ్రూ నేడు రోజు కాలక్షేపంగా గడిపారని పుస్తకాలు, పత్రికలు మేగజైనులుచదువుకొన్నారనిఅధికార ప్రతినిధి తెలిపారు

ప్రధాని సత్వరగా కోలుకోవాలని కోరుతూ దేశమంతటినుండి అనేక లేఖలు వచ్చాయి.

విదేశాలనుండి వచ్చిన వాటిలో కెనడా ప్రధాని లిస్టర్ బి పియర్సన్ పంపిన తంతి ప్రముఖం ఒకటి

కేంద్ర మంత్రులు అనేక రాయబారులు రాష్ట్రాలయా ప్రధానాధికారులు ప్రధాని నివాసగృహానికి వచ్చి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు

ప్రధానికి పూర్తి విశ్రాంతి అవసరం కాబట్టి ఎవరిని ఆయనను కలుసుకోనివ్వడంలేదు

మైసూర్‌లో విశ్రాంతికై ప్రధానికి ఆహ్వానం

బెంగుళూరు జనవరి 15 (పి టి ఐ)

ఇక్కడకు సమీపంలోని నందిహిల్స్ వద్ద కొన్నిరోజులు గడపవలసినదిగా ప్రధాని నెహ్రూను కామ అభ్యర్థించినట్టు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప నేడు ఇక్కడ అన్నారు

నెట్టనే ప్రధాని రాలేకపోయినప్పటికి వచ్చే మార్చిలో బెంగుళూరు నందర్శించి నందిహిల్స్ వద్ద ఆయన కొంతి రోజులు గడపగలరని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ప్రధాని నెహ్రూ నేటి సాయంకాలం జరిగిన పుస్తకాలప్యాకు ప్రారంభోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు ఈ ఉత్సవానికి ఆయన అధ్యక్షత వహించారు.

ఉప ప్రధాని పదవి పునరుద్ధరణకు నెహ్రూ సుముఖత

న్యూఢిల్లీ, జనవరి 15 (ఇన్సా)

ప్రధాని నెహ్రూ కార్య భారాన్ని తగ్గించడానికి డిప్యూటీ ప్రధాని పదవిని పునరుద్ధరించడం అవసరమని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు అభిప్రాయ పడుతున్నారు.

పార్టీ అధిష్ఠాన వర్గసభ్యులు ఈ ప్రతిపాదన గూర్చి తమలోతాము చర్చించుకున్నారు.

ప్రధాని నెహ్రూతోను, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తోను సమాలోచనలు జరిగిన తరువాత అంతా ఒక స్పష్టమైన అభిప్రాయానికి వచ్చే సూచనలున్నాయి.

సర్దార్ పటేల్ అనంతరం అంత తరగద్దయిన ఉప ప్రధాని పదవి పునరుద్ధరణ విషయమైన ప్రధాని స్వయంగా సుముఖత చూపుతున్నారు.

సర్దార్ పటేల్ అనంతరం శ్రీ రాజగోపాలాచారి, మౌలానాఅజాద్, పండిత గోవింద వల్లభపంత్ విజ్ఞానికి ఆహ్వానాలోనే వ్యవహరించారు.

ఉపప్రధాని పదవి పునరుద్ధరణ విషయంలో ప్రధాని త్వరపడకుండా వచ్చే ఫిబ్రవరి 10 వ తేదీ వాటికల్లా అనగా లోకసభ సమావేశం ప్రారంభం వాటి వరకల్లా తన నిర్ణయం గైకొనగలగరని తెలుస్తున్నది.

ప్రధాని ఆరోగ్యపరిస్థితి కారణంగా రెండు అభిప్రాయాలేర్పడ్డాయి ప్రధాని ప్రభుత్వ వ్యవహారాలను పూర్తం మాదిరిగా నిర్వహించలేరన్న అభిప్రాయం ఒకటి. ఒక వారంరోజులలో ప్రధాని పూర్తిగా కోలుకొని తమ పదవి బాధ్యతలను నిర్వర్తించగలరన్న అభిప్రాయం ఒకటి. 26 జనవరి రిపబ్లిక్ దినోత్సవాలలో కూడా పాల్గొనగలుగుతారని ఈ అభిప్రాయం కలవారు చెబుతున్నారు

మొదటి అభిప్రాయం వ్యక్తపరుస్తున్నవారు శ్రీలాల్ బహదూర్ శాస్త్రిని శ్రీమొరార్జీదేశాయిని మంత్రివర్గం కి తీసుకొని మంత్రివర్గాన్ని పటిష్టం చేయాలని సూచిస్తున్నారు

శ్రీ నందా శ్రీ టి టి కె ప్రధాని పై ఎక్కువ కార్య భారం పడకుండా చూచుకోగలరా రెండవ వర్గంవారు అభిప్రాయపడుతున్నారు.

ప్రధాని ఆరోగ్యం విషయం పరైన సమాచారం తెలిసేదాకా ఎట్టిచర్యలో చేపడం కూడా అవసరమని వారంటున్నారు.

ఈ నెల 20న కామరాజ్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 15

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె కామరాజ్ యీ నెల 20వ తేదీన యిక్కడికి వస్తారు.

పర్మిట్ కమిటీ బాధితుల నేటి దేయవలసిన ముగ్గురు అభ్యర్థులపై ఆయన యిక్కడకు వచ్చినతరువాతనే నిర్ణయం తీసుకుంటారని కాంగ్రెస్ వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ బి రాజగోపాలన్ కాక మరి యిద్దరు ప్రధాన కార్యదర్శులుకూడా శ్రీ కామరాజ్ నియమించవచ్చునని అంటున్నారు.

మైసూర్ కాలేజి విద్యార్థుల సమ్మె విరమణ

కెగుళూరు జనవరి 15 పి టి ఐ

కాలేజీలో ట్యూషన్ ఫీజు మినహాయిస్తూ గత సంవత్సరం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని మైసూర్ ప్రభుత్వం నిర్ణయం గైకొన్న తరువాత పాత మైసూర్ ప్రాంత విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు.

ట్యూషన్ ఫీజు హెచ్చిస్తూ గత సంవత్సరం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు.

అంటార్కటిక శిఖరాగ్ర సభ నాల్గవరోజు సమావేశం

కైరో, జనవరి 15 (రాయిటర్)

అరబ్ రాజ్యాల శిఖరాగ్రసభ నాల్గవ సమావేశం, నేడు ప్రారంభమైంది విదేశాంగశాఖ మంత్రులు, రాజ్యాధినేతలు హాజరైనారు.

జోర్డాన్ నదీ జలాలను తరలించడానికి ఇజ్రాయిల్ పథకాలపై చర్చించడానికి, రాజ్యాధినేతలు సమావేశమైనారు. రాజ్యాధినేతల రహస్య సమావేశంలో ప్రాథమిక చర్చల అనంతరం విదేశాంగ మంత్రులకుకూడా సమావేశానికి పిలుస్తారని భావిస్తున్నారు.

అరబ్ రాజ్యాల శిఖరాగ్రసభ గత రెండురోజులనుండి జరుగుతోంది. సభ రేపటితో పూర్తిఅవుతుందని అంటున్నారు.

నేటి సమావేశంలో ఖచ్చితమైన నిర్ణయాలు గైకొంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

సమావేశం రహస్యంగా జరుగుతున్నందువల్ల ఎటువంటి నిర్ణయాలు గైకొంటారనే విషయంపై అధికార సమాచారమేమీ లేదు.

అరబ్ రాజ్యాల ఐక్యత కొరకే గత రెండు రోజులనుంచి కృషి చేస్తున్నారు. జోర్డాన్ నదీ జలాల తరలింపు సమస్యపై ఎక్కువ ప్రసారాన లేకపోయినా విషయాన్ని పరిశీలకులు గమనిస్తున్నారు.

సమావేశానికాజరైన ప్రతినిధివర్గాల వాయకులంతా చాలా మందిని, శ్రీ నాజర్ పై పోటీలు కలుసుకున్నారు. ఈజిప్టు అధ్యక్షులు నాజర్, అల్జీరియా అధ్యక్షులు బెన్ బెల్లా ఇరాక్ అధ్యక్షులు ఆరిఫ్ సౌదీ అరేబియా రాజు సౌదీ, జోర్డాన్ రాజు హుసేన్ నిన్న రాత్రి అనధికారికంగా సమావేశమైనారు.

మొరాక్కో-అల్జీరియా సరిహద్దులయ మైన సౌదీ అరేబియా వివాదాలను గూర్చి రాజ్యాధినేతల సమావేశంలో చర్చించారని అల్ అహ్రామ్ పత్రిక ప్రచురించింది.

గోవా అసెంబ్లీ డిప్యూటీ స్పీకరుగా శ్రీ కాశీనాథ్ ఎన్నిక

పాణజీమ్, జనవరి 15

మహారాష్ట్ర గోమంతక సభ్యుడు శ్రీ అచ్యుత్ కాశీనాథ్ ఉస్గాంకర్, నేటి ఉదయం గోవా, దమన్, దయ్యూ, దామన్ శాసనసభ డెప్యూటీ స్పీకరుగా ఎన్నికైనారు.

మద్రాసులో నూనె శుద్ధి కర్మాగార స్థాపనకు ఎస్సో ప్రతిపాదన

బొంబాయి, జనవరి 15 (పి టి ఐ)

49 శాతం మెజారిటీ షేర్లతోమద్రాసులో నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి "ఎస్సో" (కంపెనీ) కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేసింది.

దౌత్యసంబంధాల పునరుద్ధరణకు అమెరికా పనామా అంగీకారం

పనామాసిటీ, జనవరి 15 [ఎ.ఎఫ్.పి.]

ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలు తిరిగి నెలకొల్పుకోవడానికి పనామా కాలువ ఒడంబడిక సవరణపై ముఖాముఖి చర్చలు జరపడానికి పనామా, అమెరికా దేశఅధికారులు అంగీకరించినట్టు దౌత్యవర్గాలవారు గత రాత్రి తెలిపారు.

ప్రకటన ముసాయిదాను అమెరికా రాజ్యాల సంస్థ శాంతి సంఘం రూపొందిస్తున్నట్టు ఈ దౌత్యవర్గంవారు అన్నారు

పనామా కాలువ ఒడంబడికను సవరించడం పట్ల అమెరికా నాయకులు ఇటీవల చేసిన ప్రకటనలో సుముఖత వ్యక్తమైఉండే పక్షంలోనూ పనామా ప్రభుత్వానికి తమ అభిప్రాయాలను తెలిపిఉండే పక్షంలోనూ దౌత్య సంబంధాల పునరుద్ధరణకు అవకాశాలు పూర్తిగా దోషరహితమైఉండేవని పనామా దౌత్యవర్గాలవారు నిన్న అన్నారు

ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు తిరిగి "విలయినంత త్వరలో" నెలకొల్పడానికి పనామా, అమెరికాలు అంగీకరించినట్టు ఆ పిమ్మట తెలిసినది.

దౌత్య సంబంధాల పునరుద్ధరణ జరిగిన 80 రోజులకు ఇరు దేశాల సమస్యపై చర్చలు ప్రారంభించడానికి కూడా ఇరు దేశాలు అంగీకరించినట్టు అమెరికా రాజ్యాల శాంతి పాధన సంఘ ప్రకటన వల్ల తెలుస్తున్నది.

పనామా కాలువ ఒడంబడికను సవరించే విషయంపై ఇరు దేశాలు చర్చిస్తాయా లేదా అనే విషయాన్ని ఈ ప్రకటనలో స్పష్టంగా పేర్కొనలేదు

"ప్రస్తుత విషయాలన్నిటి" పై చర్చలు జరపాలని అంగీకరించినట్టు ఈ ప్రకటనలో ఉన్నది కాబట్టి ఒడంబడిక సవరణ విషయం ఉండేట్టు కనిపిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

పనామా ప్రభుత్వం, ప్రజల అంగీకారంపై పనామా కాలువను అంతర్జాతీయ అజమాయిషీలో ఉంచడమే కాక సూయజ్‌కాలవ జాతీయం చేయడమనే సమస్య పరిష్కార మార్గమని వలసవాద వ్యతిరేక స్వాతంత్ర్యోద్యమ అధ్యక్షుడూ, బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు అయిన ఫెమ్ సర్ ఫ్రాంక్ పేర్కొనినట్టు లండన్ నుండి పి టి ఐ విలేకరి వార్తనుస్తున్నారు

పనామా ప్రభుత్వం అమెరికా కంటె పరిష్కారమనదని ఆయన ఆరోపించారు.

సిట్టాంగ నదిలో పడవ ప్రమాదం

ముప్పైమంది యాత్రికులమునక

రంగూన్, జనవరి 15 (పి టి ఐ)

ఇక్కడికి దాదాపు ఇరవై మైళ్ళ దూరంలోఉన్న టౌన్‌గూడ్ జిల్లాలోని నయాంగ్లిబిన్ పట్టణంవద్ద సిట్టాంగ్ నదిప్రవాహంలో ఒక పడవ కొట్టుకొనిపోయిన ఫలితంగా దాదాపు ముప్పైమంది కొట్టుకొనిపోయి ఉంటారని ఇవాళ ఇక్కడికి చేరిన వర్తమానంవల్ల తెలుస్తోంది

పడవలోఉన్న ప్రయాణీకుల సంఖ్య సరిగ్గా తెలియలేదు పదిమంది దిడ్డునకు ఈదుకొని వెళ్ళారు ఇంతవరకు ఐదుగురి కళేబరాలు కనుపించాయి

పడవ ప్రమాదంలో మునిగిపోయి ఉంటారనుకొంటున్న ప్రయాణీకులందరు, సంక్రాంతి పండుగ జరుపుకోవటానికి నదివిదాటి స్నానాల రేవునకు చేరటానికి ప్రయాణం చేస్తున్నారు.

దాదాపు ఎనిమిది వందల మంది హైందవ భక్తులు మత సంబంధమైన యాత్రకై పడవలలో ప్రయాణం చేస్తున్నారు పైన పేర్కొనిన దుస్సంఘటనకు గురియైన వారుకూడా యాత్రారం భయలు దేరినవారే.

దురదృష్టానికి గురియైన పడవలో యాత్రికులు క్రిక్కిరిసి ఉన్నారు. ఈ పడవను ఒక కొయ్యకు కట్టివేసిఉండగా దానికి కట్టిన త్రాడు తెగి పడవ నుడిగుడులతో కొట్టుకొని పోయిన ఫలితంగా పడవలోని ప్రయాణీకులు మునిగిపోయారు.

నగర కార్పొరేషన్

హైదరాబాద్ జనవరి 15 ఎ.ఎస్.ఎస్.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం ఈరోజు 16వ తేదీ సాయంత్రం మూడుగంటలకుఆయిగుతుందనడి రెండు కోట్లు

ఎగుమతుల గ్యారంటీ కార్పొరేషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 15

ఎగుమతుల ప్రమాదాల భీమా కార్పొరేషన్‌ను అన్నిహంగులు కల ఎగుమతుల పరపతి గ్యారంటీ కార్పొరేషన్‌గా పునర్నిర్మించారు.

ఈ కొత్త సంస్థ నేటినుండి పనిప్రారంభించినదని పేడిక్కడ ఒకపత్రికాగోష్ఠిలో అంతర్జాతీయ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మహాబాయిషా ప్రకటించారు

ఎగుమతులకు నిధులు సమకూర్చే ప్రస్తుత సంస్థల కార్యకలాపాలలో ఈ కొత్త సంస్థ కొద్దిపాడ గలదని ఆయన చెప్పారు

ఎగుమతి వాణిజ్యాన్ని అభివృద్ధి పరచడానికి దేశంలో అందుబాటులో ఉన్న పరపతి సౌకర్యాలపై పరిశీలన జరిపిన మంత్రిత్వశాఖ నియమించిన సిఫార్సు అనుసరించి ఈ కార్పొరేషన్ నేటి చలనవది

ఈ సంస్థ శాఖలు అనుమతి చలనవ పెట్టబడి కొట్టు దెల్లచబడినపెట్టు

49 మంది సైనికులకు విశిష్టసేవా పతకాల బహూకరణ

న్యూఢిల్లీ జనవరి 15 పి టి ఐ

లడఖ్ నేపాలా కాంగో వాగాలాండ్ తదితర ప్రదేశాలలో నిరణ రంగాలలో ధైర్యస్థైర్యాలను ప్రదర్శించిన 49 మంది సైనికాధికారులకు విశిష్ట సేవ త్రివిధతరగతి పతకాలను సాయుధ దళాల ప్రధాని అనుమతి జనరల్ జె ఎన్ చౌధరి చేత బహూకరించారు

అవార్డులు ప్రదానం చేసిన మరి కొందరు ప్రజాసత్వానికి హాజరు కాలేదు.

పంచాంగం

గురువారం

16-1-64

శ్రీ శోభకృతు సంవత్సర మాఘ మాసం బహుళ రాత్రి 8-44 వరకు. శ్రవణ నక్షత్రం రాత్రి 9-52 వరకు వర్జ్యం రాత్రి 7 మొదలు 8-38 వరకు

(కనుమ పండుగ)

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు, ధరలు పెరుగుట. ప్రతిమాలు నిలవడ. నూనెలు, ఎర్రధాన్యములు, రత్నములు, వరుగు అవకాశములున్నవి.

రైతులకు:- పశువృద్ధి. దేవతాదిక సహాయపుపనులకు అనుకూలము. ముందుచిత్తెడ్డలు: మాసులు కార్యిమాలకు. వృత్తివ్యాపారాలకు సామాన్యముగా ఉండును. ప్రయాణాలకు కాంట్రాక్టులకు. వేదాంత విషయాలకు కోర్టు వ్యవహారాలకు, అధికారులతో వ్యవహరించుటకు, కుటుంబ విషయాలకు మంచిదికాదు. పొయం కొత్త వ్యాయామక్రీడలకు అనుకూలము. అదృష్ట సంఖ్యలు:- 2-9-3

ఆంధ్రభూమి

గురువారం,16 జనవరి, 1964

కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానం

సోషలిస్టు సమాజనిర్మాణంలో విశ్వాసం ఉన్న వారందరూ కాంగ్రెస్‌తో సహకరించవలసిందిగా కామరాజ నాడార్ చేసిన విజ్ఞప్తి దేశంలోని ఇతర సోషలిస్టు పార్టీలను కదిలించలేకపోయిందిగాని, కాంగ్రెస్ అధ్యక్షుని పిలుపును మొట్టమొదట అందుకునేది కమ్యూనిస్టు పార్టీ కావచ్చును. కొంతకాలంగా రెండు పార్టీలకూ మైత్రి ఎక్కువవుతున్నది. ఆశయాల ఆదర్శాల పరికిశావం కూడా క్రమంగా ఉభయుల మధ్యా బాంధవ్యాన్ని పెంచుతున్నది. కమ్యూనిస్టు నినాదాలను కాంగ్రెస్ వారు తమ స్వంతం చేసుకుని తమ పేర ఆచరణలో పెడుతున్నారు. అనుకరణనుమించిన ఆమోదం పలకక్కర లేదు కాబట్టి కమ్యూనిస్టు ఆశయాలలో అత్యధిక భాగం కాంగ్రెస్ వారు అంగీకరిస్తున్నారని ఒకొక్క ఘట్టమే రుజువు చేస్తున్నది.

కామరాజ్ కోరుతున్నది ఏ పార్టీల సహకారాన్ని? కమ్యూనిస్టుల సహకారం యిదివరకే ఉంది; కమ్యూనిస్టులకు ప్రియబాంధవులైన కృష్ణ మీనన్ మాలవియాలు కాంగ్రెస్‌లోనే ఉండి కమ్యూనిస్టు ప్రణాళికను కాంగ్రెస్ ఆశయాల పేరిట ప్రచారం చేస్తున్నారు. అంచేత కామరాజ్ కమ్యూనిస్టులనుద్దేశించి మాటాడలేదు స్వతంత్రపార్టీవారు సోషలిజాని కేచుక్కెదురు. కాబట్టి వాళ్ళ ప్రమేయం లేదు పోగా సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ అని రెండు పార్టీలున్నాయి. వాటిలో డాక్టర్ లోహియాను పలకరిస్తే ప్రమాదం. ప్రధాని నెహ్రూను దమ్మెత్తిపోసారు. మిగిలిన వాళ్ళు ప్రజాసోషలిస్టులు వాళ్ల నాయకుడు అశోక మెహతా ప్లానింగ్ కమిషన్‌లో చేరారు అలాగే మొత్తంపార్టీని ఆకర్షించాలని కామరాజ్ ప్రయత్నమా?

దేశం మొత్తంమీద చూస్తే ప్రజాసోషలిస్టులకు పెద్దగా పలుకుబడి లేదు. కాని అందులో కొందరు ప్రతిభావంతులైన నాయకులున్నారు. వ్యక్తిగతంగా వాళ్ళకు పలుకుబడి కూడా ఉంది. వాళ్ళను కాంగ్రెస్‌లోకి ఆకర్షిస్తే కొన్ని పత్రికలాటలు కలిగే మాట వాస్తవం. ఐతే ఎలాగ ఆకర్షించడమనేది ప్రశ్న. కొన్నికొన్ని పార్టీల నాయకులనలే పదవుల ఎరచూపిస్తే వీళు లొంగిరారు. వాళ్ళ జీవితాలు రాజకీయప్రవర్తన ఎలాంటివైనా. వాళ్ళకు పదవీ వ్యామోహం లేదనేది నిశ్చయం. నిర్మాణాత్మకంగా ఏం చెయ్యగలరు గుతున్నారు?- అని ప్రశ్నిస్తే అది వేరే విషయం. వాళ్ళ రాజకీయ సంరంభం వ్యర్థమైనదే కావచ్చు ఎవరి వెర్రి వారి కానందం.

ఒక రకంగా చూస్తే ప్రజాసోషలిస్టులు కాంగ్రెస్‌లో చేరిపోవడమే ఉత్తమం ఐతే—యించుమించు పదిహేను సంవత్సరాల ప్రత్యేక జీవితం ఉన్న ఒక రాజకీయపార్టీ ఒక్కసారిగా ఆత్మహత్య చేసుకుని. కాంగ్రెస్ అనే పరమాత్మలో లీనం కావాలని అశించడం గొంతెమ్మకోర్కె అవుతుంది ఇంతకూ తక్కిన సోషలిస్టులను కామరాజ్ ఎందుకాహ్వానిస్తున్నారు? వారందరి సహాయంతోనూ కాంగ్రెస్‌లోని కమ్యూనిస్టు సానుభూతిపరులను ఎదుర్కొంటారా? ఉద్దేశం అది కానినాడు ప్రజాస్వామ్య ప్రతిపక్షాలు ఉత్సాహం చూపరు.

సహకారం వెనుక కొన్ని ఉమ్మడి ఆశయాలుండాలి. సోషలిజమ్ అనే నినాదం మొక్కటే చాలదు. ప్రజాస్వామిక విలువలు కూడా అవసరం. ఇవాళ ప్రజాసోషలిస్టు పార్టీ కంటె కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు ఎక్కువ చేరువగా ఉండడం కాంగ్రెస్‌కూ దేశానికీ కూడా దుర్దృష్టం. ఐతే-ప్రజాసోషలిస్టుల వైఖరి కూడా అయోమయంగా ఉంది. వాళ్ళ దృష్టిలో కాంగ్రెస్ అనేది క్యాపిటలిస్టుల పార్టీ. అది కొంతవరకూ నిజం కావచ్చును. అదెంతనిజమో కాంగ్రెస్‌లో ప్రచ్ఛన్న కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువవుతున్నదనేది కూడా అంతే నిజం. ఇదొక విచిత్రమైన పరిస్థితి.

మనప్రజాస్వామ్యవ్యవస్థకే యిది పరీక్షా సమయం ధనిక వర్గాల పెత్తనం, కమ్యూనిస్టు నియంతృత్వం పోకడల విజృంభణ, రెండింటినీ అరికట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో సాంఘిక న్యాయాన్ని. సోషలిజాన్ని సాధించవలసిన గురుతర బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. ఆమేరకు కాంగ్రెస్‌తో సహకరించవలసిన బాధ్యత ప్రజాసోషలిస్టులపై ఉంది అంచేత ఉభయులూ ఆత్మశోధన చేసుకుని, పరస్పరం సహకరించుకునే మార్గాన్ని నిర్దిష్టంగా ఆలోచించవలసి ఉంది.

శ్రీ చాగ్లా హెచ్చరిక

కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా ఈ మధ్య నొక ధైర్యమైన ప్రకటన చేస్తూ. రాజకీయ నాయకులు విద్యారంగంలో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. రాజకీయాలు ఊతగా ఆయన కేంద్ర మంత్రిపదవి అందుకోలేదు కాబట్టి అటువంటి సలహా చెప్పడం ఆయనకు సులభం. కాని వినిపించుకునేవారెవరు? నేటి రాజకీయ నాయకుడు—అనగా అధికారంలో ఉన్న ప్రముఖుడు జోక్యంచేసుకోని రంగమంటూ ఉన్నదా! సాహిత్య, సంగీత రంగాలలోనే అతడు కల్పించుకుని పెత్తనాన్ని చెలాయిస్తూంటే, తన అధికారం క్రింద ఉన్న విద్యారంగాన్ని అంత తేలికగా విడిచిపెడతాడా?

ఈనాడు ప్రాథమిక విద్య నుండి యూనివర్శిటీ విద్య వరకూ అన్నీ రాజకీయ నాయకుల పెత్తనం క్రిందనే ఉన్నాయి. సమితి ప్రెసిడెంట్లు ప్రాథమిక విద్యలో మాజిల్లా పరిషత్తు ప్రెసిడెంట్లు సెకండరీ పాఠశాలలలోనూ అంతకు పైస్థాయి వారు యూనివర్శిటీ విద్యలోనూ జోక్యం చేసుకుని మొత్తం విద్యారంగాన్ని అయోమయం చేసిపెట్టారు. కాలేజీలలో సీట్లు ఎలా కేటాయించాలో పాఠశాలలకి ఎంత నిష్పత్తి ఉండాలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ల నియామకంలో రాజకీయాలు ప్రవేశిస్తాయి ఈ అవాంఛనీయ వాతావరణం వల్ల యూనివర్శిటీ అధ్యాపకులలో కూడా కులతత్వం ముఠాతత్వం వైరాతత్వాలు ప్రవేశించాయి. విద్యార్థులు కూడా యీ ప్రలోభం నుండి తప్పించుకోలేకపోతున్నారు.

ఇవన్నీ బాలక పౌర్యగ్రంథాల జాతీయకరణ వాటికోసం ప్రింటింగ్ ప్రెస్సుల స్థాపన అధికారులనిగా సమకం అవినీతి అక్రిత పక్షపాతం పరీక్ష పత్రాల వెల్లడిపాఠ్యగ్రంథాల బాక్ మార్కెటు జీతాలు చాలని టీచర్లగోల—వీటన్నింటితోనూ నేటివిద్యారంగం స్పెక్యులేషన్ మార్కెటు కంటె అధ్వానంగా తయారైంది ఈగందరగోళం చాలదన్నట్లు మాతృభాష హిందీ భాష ఇంగ్లీషుభాష వగైరా భాషల వివాదం రాజకీయ నాయకుల కలహాలు తోడైనాయి. రాజకీయాల రొంపిలో కి విద్యారంగం కుంకుతుకబంటి దిగిపోయింది. అందులోంచి పైకిలాగి ఉద్ధరించడం ఎలాగ?

కనీసం యూనివర్శిటీ విద్యారంగాన్ని రాష్ట్రాల అధికారం నుండి తొలగించి కేంద్రం చేబడితే కొంత సంస్కరణ జరగవచ్చు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌కు యితోధికమైన అధికారాలిచ్చి అన్ని యూనివర్శిటీలనూ ఆ సంస్థ సంపూర్ణాధికారం క్రిందకు తీసుకురావాలి. వైస్—ఛాన్సలర్ల నియామకంలో యూనివర్శిటీ సిలబస్‌లో దేశవ్యాప్తంగా ఒకేనియమావళి ఉండాలి. భాషా అధ్యాపకులను మినహాయిస్తే తక్కిన అధ్యాపకులకు ఐ. ఏ. ఎస్. వంటి కేంద్ర సర్వీసుఏర్పాటు చేసి ప్రతిభావంతులనే ఎన్నుకోవాలి. వారిదొక అంతర్విశ్వ విద్యాలయ సర్వీసుగా ఉండాలి.

సవభారత నిర్మాణానికి తోడ్పడే మేధావులనూ వైజ్ఞానికులనూ ఇంజనీర్లనూ డాక్టర్లనూ మన యూనివర్శిటీలు తయారు చేయాలంటే యిప్పుడమలులో ఉన్న పద్ధతులకు స్వస్తిచెప్పక తప్పదు నేటి విద్యారంగంలో ఉపాధ్యాయులూ విద్యార్థులూ కుల మత వర్గ ప్రాంతీయ తజ్జాల నుండి తప్పించుకోలేకండా ఉన్నారు ఆ శోచనీయ స్థితికి కారణం రాష్ట్ర రాజకీయ నాయకత్వం. శ్రీ చాగ్లా కేవలం ఉద్బోధల వల్ల ఏమీ సాధించలేరు. రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలను ప్రలోభాలను అంత సులభంగా వదలుకోలేరు. కేంద్ర యాజమాన్యం ఒక్కటే వీటన్నింటికీ విరుగుడు.

రావల్పిండిలో హిమపాతం

రావల్పిండి, జనవరి 15

గత 85 సంవత్సరాలలో తొలిసారిగా నిన్న రావల్పిండిలో మంచు కురిసింది.

రాజకీయ పర్యావలోకనం

తూర్పు ఆఫ్రికా సమాఖ్య సాధ్యమా ?

తూర్పు ఆఫ్రికాలో కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలు ఒక సమాఖ్యగా రేపు తేబాగు టుందేమో అని విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు కెన్యా ఉగాండా టాంగన్యికా జాంజిబార్ లలోని అధ్యాపకులు రాజకీయ వేత్తలు. ఇతర నిపుణులు పైరోబీలోని రాయల్ కళాశాలలో సమావేశమై ఈ విషయాన్ని తరచి చూస్తున్నారు ఇప్పటికే రూపు దాల్చి వున్న తూర్పు ఆఫ్రికా విశ్వవిద్యాలయం. కెన్యా ఉగాండా టాంగన్యికా దేశాలూ జాంజిబార్ లేదా పులూ కలసి తూర్పు ఆఫ్రికా రాజకీయ సమాఖ్యగా ఏర్పడుటలే మంచిదన్న దృష్టితో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినది.

ఉగాండాలోని మెకరేరి కళాశాల, పైరోబీలోని రాయల్ కళాశాల, దారెస్-సలామ్‌లోని కొత్త విశ్వవిద్యాలయం గా వెలసి ఉన్నవి ఈ కళాశాలలన్నీ ఇంతవరకు లండన్ విశ్వవిద్యాలయానికి సంబంధించి వుండేవి; నేడు ఆ సంబంధాన్ని విడిచిపెట్టి తమ తమ రాజ్యాలు ఒక కొత్త విశ్వవిద్యాలయంగా ఏర్పడి తమ తమ రాజ్యాలకు ఇవ్వవలసిన అర్హతను గుర్తించి ఉన్నవి ఈలాగు ఏకవిశ్వవిద్యాలయంగా ఏర్పడడంవలన తమతమ దేశాల ప్రాంతం క్రిందికి పరిధంగా తోడ్పడగలవు అనేది చర్చనీయాంశం. మెకరేరి కళాశాల చాల పేరెన్నికగా గాంచినది; ప్రస్తుతం ఏర్పడ్డ విశ్వవిద్యాలయానికి కూడ మెకరేరి కళాశాలవలన ఖ్యాతి రావచ్చు కాని మెకరేరి కళాశాలలో రాజకీయమైన స్థైర్యం లేదు; అచ్చటి విద్యా ప్రముఖులు రాజకీయ విషయాలను అతగా పట్టించుకోవడం లేదు సామాజిక రాజకీయ పరిణామాలు ఎలాగుంటే మాకేమి అన్నట్లు ప్రవరిస్తున్నారు అచ్చటి విద్యాశాఖాధికారులు చాలా మంది ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ లండన్ విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసంగం చేసిన వాళ్ళే మరి ఎలాగు దూరదూరగా ఉండడంవలన ప్రజల కష్టసుఖాలు వీళ్ళకు ఎలాగు తెలుస్తవి? ఈ వైఖరి మారాలి

ప్రగతికి పద్ధతి

విద్యాధికులయిన వారులు దేశాభ్యుదయం పట్ల ఎక్కువ శ్రద్ధ తీసికొనకపోతే దేశం చాలా ప్రమాదాలకు గురి అవుతుందని తెలిసికొని, ఆ అభిప్రాయాన్ని ధైర్యంగా వెలిబుచ్చినవారు పూర్వపు మెకరేరి కళాశాలలో విద్యాభ్యాసం చేసిన మవాయ్ కీబాకి అనే మేధావంతుడు. మెకరేరి కళాశాలలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయిన వారిలో ఇతడు అగ్రగణ్యుడు. ఇతడు ఇప్పుడు రాజకీయాలలో ప్రవేశించాడు. ప్రస్తుతం కెన్యా ఖజానాకు పార్లమెంటరీ పెత్రటరిగాను, కెన్యా ఆర్థిక ప్రణాళిక కమిషన్‌కు అధ్యక్షుడుగాను, కేంద్రచట్ట సభలో సభ్యుడుగాను ఉన్నాడు కీబాకి చెప్పిన మాటలు ఇవి: "విద్యా విషయాలలో విశ్వ విద్యాలయాలకు స్వతంత్రం ఉండాలన్నమాట నిజమే. అయితే ఆ స్వతంత్రం విలిచి ఉండడానికి అక్కడి లోధ చేయవలసే విషయాలు. విద్యార్థులను తీసికొనే పద్ధతులు, తదితరసంగతులన్నీకూడా ప్రస్తుత కాలానికి ఉపకరించే విధంగా ఉండాలి ఈ విషయాన్ని విశ్వ విద్యాలయ అధికారులు మరచిపోకూడదు ఇటీవల మెకరేరి కళాశాలలోను రాయల్ కళాశాలలోనుకూడ విద్యాలోధన పామాతిక అవసరాలనుండి దూరమైపోతున్నది. ఈ కళాశాలలో ఏమి చేస్తున్నారో కేంద్ర చట్ట సభ సభ్యులకు ఏ మాత్రమూ తెలియదు ఇది చాలా శోచనీయం తూర్పు ఆఫ్రికా దేశాల సమస్యలను పరిశీలించి వాని పరిష్కార మార్గం. సూచించడానికి పై దేశాలనుంచి మాటిమాటికి నిపుణులను మనం రప్పిస్తున్నాం మన కళాశాలలో పనిచేస్తున్న నిపుణులు లోపెడుమంది వుండగా, పైవాళ్ళను తెప్పించవలసిన అవసరం ఏమిటి? మన వాళ్లు ఈ పనికి సిద్ధపడకపోవడం వలనవే కదా! విశ్వవిద్యాలయాలలో పనిచేసే వాళ్ళు అలాగు దేశీయ సమస్యలలో పాల్గొనకుండా దూరంగా ఉండడం సబబు కాదని మనవి చేస్తున్నాను"

ఇటువంటి హెచ్చరికల వలనవేళా లోలు వేడు విశ్వవిద్యాలయ అధ్యాపకులు రాజకీయ వేత్తలతోను ఇతర నిపుణులతోను కలిసి ప్రగతికి పద్ధతులను అన్వేషిస్తున్నారు ప్రణాళికల స్వరూపాన్ని నిర్వచిస్తున్నారు.

ప్రస్తుత సమస్యలు

ప్రణాళికల విషయమైచేసిన చర్చలో నాలుగు వర్గాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. రాజకీయ వేత్తలు, స్థానిక అధ్యాపకులు, విదేశీ నిపుణులు ప్రస్తుతం తూర్పు ఆఫ్రికా ప్రభుత్వాలకు సలహాలిస్తున్నవారు, సమావేశానికి దూరప్రదేశాలనుండి ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన వారూను ఈ చర్చ ఫలిత గా తెలిసికోదగిన విషయాలు చాలా బయటికి వచ్చాయి. అవి అన్నీ ఇక్కడ స్థిలాభావచేత ఉదహరించడం లేదు ఆఫ్రికా దేశస్థుల ఉత్సాహానికి మేరలేదనే చెప్పాలి; ఎందుకంటే, కొన్ని త్రోసివుచ్చారు.

కెన్యా, ఉగాండా టాంగన్యికా, జాంజిబార్ దేశాలు తూర్పు ఆఫ్రికాలో ఇటీవల స్వాతంత్ర్యం పొందినవి. ఈ దేశాలు ఒక సమాఖ్యగా ఏర్పడుటలే అభివృద్ధి ప్రణాళికలకు ఉపయోగంగా ఉంటుంది కాని ఈ సమస్యను సాధించడం సాధ్యమా? ఈ సమస్యను పరిశీలించడానికి అక్కడి విశ్వవిద్యాలయాలలో ప్రముఖులు సమావేశాలు జరుపుతున్నారు ఆయా రంగాలలో నిపుణులు ఏమిచేయాలి? జనజీవాభివృద్ధికి. దేశీయ ఆదాయానికి పథకం ఎలా ఉండాలి? ఇటువంటి విషయాలను చర్చిస్తున్నారు ఈ దేశాలు ముందుకి పోవడానికి అక్కడి రాజకీయవేత్తలు బోలెడంత శ్రద్ధ తీసికొనవలసివున్నది.

కొన్ని అతివాదకరమైన పరిస్థితులు తలెత్తినవచ్చినప్పటికీ వాళ్ళు ఏమీ కలవరపడట్టులేదు దేశీయ ఆదాయంలో 15-20 శాతం పెట్టుబడి పెట్టినప్పటికీ, విదేశీయ ఒక్క కొత్త ఉద్యోగంకూడా సృష్టించలేక పోయారు ఉగాండాలో. జరిగిన సంగతిమటుకే పెట్టుబడి వలన ఉత్పత్తి శక్తి యొక్కువయినప్పటికీ ఆ పెట్టుబడుల మూలాలే కార్మికుల సంఖ్య తగ్గినది. ఉన్నవనులు పైపుడితో సంబంధించినవి శాపడం చేతనైనపుడే తెలియని పనివాళ్ళు అవసరం లేకపోయినది. హైస్కూలు విద్యగానీ అంతకు పై విద్యగానీ ఉన్న వాళ్ళకందరకూ పనులు దొరికినవిగాని పైమెట్ల చదువుగాని మాధ్యమిక పాఠశాలచదువుగాని మాత్రమే ఉన్న వాళ్ళకు పనులు లేకపోయినవి చదువు అనలే లేని వాళ్ళమాట చెప్పనే అక్కరలేదు విద్యాగంధం లేని తల్లిదండ్రులు కష్టపడి పిలలకు చదువుచెప్పిస్తే వగం మంది పిల్లలకు ఉద్యోగాలు దొరకకపోవడమూ, మిగతా వగంమంది తమ తల్లిదండ్రుల పనులను ఆక్రమించుకొనడమూ జరుగుతున్నది. అయితే పిళ్ళంతా పనిపనుతున్నారు అనేప్రశ్న వస్తుంది వ్యవసాయం చేస్తున్నారు పట్టణాలలో ఉద్యోగాలుచేస్తున్న తమ సోదరులకంటె దొక్కువే సంపాదిస్తున్నారనుకోండి. కాని వారిదరువు ఇందుకేనా పనికి వచ్చేది?

అభివృద్ధి జనాభా

ఇంకొకవిషయం, కెన్యాలో ప్రస్తుతం జనాభా పాలుకి మూడుశాతం పెరుగుతున్నది దేశీయ ఆదాయంలో 5 శాతం పెట్టుబడి పెట్టితే పాలుకి 1 శాతం మనిషి ఒక్కంటికి ఆదాయ తగ్గుతుంది 10 శాతం పెట్టుబడి పెడితే మనిషి ఒక్కంటికి ఒక శాతం మాత్రమే ఆదాయ హెచ్చుతుంది 15 శాతం పెట్టుబడి పెట్టితే 3 శాతం మాత్రమే ఆదాయం హెచ్చుతుంది ఈ విషయాలలో నిపుణులను నియమించినంత మాత్రాన పెద్ద ప్రతిఫలాలు కలుగవు నిపుణులు గాండీగాళ్లు కాదుకదా! రాజకీయ వేత్తలు దేశంలో జరుగవలసిన పంస్కరణలలో పదిమందు పది వెనుక అనే విషయం ముందు నిర్ణయించుకోవాలి. అప్పుడుగాని నిపుణులు వారి ప్రాధాన్యం లేదు తూర్పు ఆఫ్రికా దేశాలు ప్రధానంగా ఈమాట జ్ఞాపకం ఉంచుకొంటే బాగుపడుతవి (ఫారిన్ సర్వీస్)

అల్పసంఖ్యాక వర్గాలపై అత్యాచారాలు జరపడం దేశగౌరవానికే భంగకరం

కలకత్తా అల్లర్లపై శ్రీ అతుల్యఘోష్ హెచ్చరిక

(కలకత్తా, జనవరి 15 (పి టి ఐ.)

"ఇక్కడ అల్పసంఖ్యాక వర్గాలపై ప్రతీకార చర్య గైకొనడంద్వారా తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలకు తోడ్పడజాలమని, ఈ అల్లర్లు జరగరాదనే మన ఆశయాన్ని సైతం సాధించుకోజాలమనే విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ నిన్న విజ్ఞప్తి చేసారు

తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నా జెస్సోర్‌లలో విపాదకర సంఘటనలు ఇక్కడ ఉన్న కొంతమందిని ఉద్రిక్తులను చేసాయని, మతాలకు అతీతమైన దేశమనే పేరు ప్రతిష్ఠలకు అంతర్జాతీయ రంగంలో దీనివల్ల భంగం వాటిల్లడమే కాక కులమత విచక్షత లేకుండా యావన్మందికీ సమాన హక్కులు కల్పిస్తూ రూపొందించిన రాజ్యాంగం పవిత్రతకే కళంకం వాటిల్లగలదని ఆయన హెచ్చరించారు.

విచారకరమైన ఈ సంఘటనలకు గురైన వారికి సహాయం అందచేసే కార్యక్రమాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేపట్టినదని ఆయన తెలిపారు.

ధనవస్తు రూపంలో ఇక్కడి కాంగ్రెస్ అధినుకు విరాళాలు పంపవలసినదని ప్రజలకు శ్రీ అతుల్యఘోష్ విజ్ఞప్తి చేసారు

ఆంధ్రప్రదేశ్ షార్ట్‌హాండు రైటర్ల సంఘ స్థాపన

హైదరాబాద్, జనవరి 18 (ఎ.ఎస్.ఎస్)

ప్రభుత్వ కామర్స్ స్కూలు పాత విద్యార్థుల సంఘం యాజమాన్యం క్రింది నిన్నటిదినం ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్ షార్టుహాండు రైటర్ల సమావేశం జె. ఎం. ఐ ఎస్. లో జరిగింది ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ హాండు రైటర్ల సంఘం ఏర్పాటుచేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు,

ఈ సమావేశంలో పాలొనివచ్చిన సభ్యులు పదకొండు మంది సభ్యులతో ఆడిహాక్ కమిటీని నియమించారు పాంఘిక సంక్షేమశాఖలో పదవి విరమణ చేసిన అసిస్టెంటు డైరెక్టరు శ్రీ గజరాజ్ పై కమిటీలో ఒకసభ్యుడుగా నియమితుడైనారు.

ఈ సంస్థను సమగ్ర ప్రాతినిధ్య సంఘంగా రూపొందించటానికి జిల్లాలనుండి ఐదుగురుని సభ్యులుగా నియమించాలని పై సమావేశంలో నిర్ణయించారు.

ప్రారంభంలో ప్రొఫెసర్ ఎస్. ఎ. అయ్యంగార్ సమావేశాన్ని ప్రారంభిస్తూ పత్రికావిలేకరులకు షార్ట్‌హాండుమిక్కిలి ప్రధానమని చెప్పారు. షార్ట్‌హాండ్ పత్రికావిలేకరుల వృత్తి అవ్యాఖ్యాత్రితములని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన షార్ట్ హాండ్ రైటర్లు ఉన్నారని ప్రొఫెసర్ అయ్యంగార్ చెప్పారు. షార్ట్ హాండ్ అభ్యసించిన వారికి, అపారమైన ఉద్యోగావకాశములు ఉన్నవనికూడా ఆయనన్నారు.

ప్రతిభావంతులైన పత్రికా విలేకరులందరు సమర్థులైన షార్ట్‌హాండ్ రైటర్లే వని పత్రికావిలేకరులగిల్డ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. హెచ్ రావు చెప్పారు భారతదేశంలో రెండు దళాబ్దుల క్రితం వార్తా పత్రికలు ఉపన్యాసములను యథాతథంగా ప్రచురించేవి కాలంలో పత్రికా విలేకరులు విధిగా షార్ట్‌హాండ్‌ను అభ్యసించవలసివచ్చేది కాని మార్పు చెందిన పరిస్థితుల దృష్ట్యా పత్రికా విలేకరులు కూడా, వార్తలను సంపటంలో అమరించిన విధానం పత్రికా రచనలో ఒక మాతవ సంప్రదాయాన్ని సృష్టించింది.

ఖమ్మంలో రచయితల సమావేశం

ఖమ్మం, జనవరి 13 (ఎ ఎవ్ ఎస్)

ఖమ్మం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగిన ప్రత్యేక సమావేశానికి డాక్టర్ జి ఉపేంద్రరావు అధ్యక్షత వహించారు.

అష్టోత్తర శత ఆలయ నిర్మాత

శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు

నేడు పొన్నూరు శ్రీ భావనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణములో జరుగుతున్న "శ్రీ రాజా వేంకటాద్రి నాయుడు" గ్రంథావిష్కరణ మహోత్సవమును పురస్కరించుకొని ఈక్రింది వ్యాసమును ప్రచురిస్తున్నాము

"ఆచార పద్మశః ప్రజ్ఞః ప్రజ్ఞయా పద్మశాగమః ఆగమెప్పద్మశాచార శ్చ ఆచారః పద్మశోదయః" అన్న మహాకవి కాళిదాసోక్తి శ్రీ రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయనియందవ్యర్థమైన దనవన్నమును ఈయన రాజ్యతంత్రము దుష్టశిక్షణ- శిష్టరక్షణయందు, సమర్థుడైన పాలకుడేకాక శుద్ధాద్వైతవాది పారమార్థిక చింతనాపరుడు శివ కేశవులయందు అభేదాన్వయపాయ బుద్ధితో జీవితమును తరిపజేసుకొన్న ధన్యజీవి పంచాతురీమంత్ర జపపరాయణుడు, పండితుడు రసికుడు, పండిత పోషకుడు. గో, బ్రాహ్మణ పూజా పరాయణుడు జాతీయ సంస్కారదూరుడయ్యా. సప్త సంతానములను బడయగలిగిన బృహత్పుటుంబి కారణ జన్ముడుగా జనించి, 86 సంవత్సరములు గుంటూరు-కృష్ణా మండలములలోని 1000 గ్రామముల కధిపతియై ఇటు బ్రిటిష్ పాలకులతో, నటు పైదరాబాద్, ఆసఫ్‌జాహీ వంశజులతో మాటిమాటికి అంతరములను, ఇక్కట్టులను యెదుర్కొని. తన స్వాతంత్ర్యము నిలుపుకొని, అభిమానధనుడుగా జీవితమును పార్థకము చేసుకొన్న శ్రీ బాయుడు పృథివ సంవత్సర చైత్రబహుళ పంచమి సోమవారం ది 27-4-1761వ సూర్యాబ్ది సంవత్సరాములున్న స్థితిలో నుండగా జన్మించారు వీరి జననీ జనకులు అచ్చమాంబా అగ్గ భూపాలుడు.

బాలుగవ పటనే జననీ జనకులను పోగొట్టుకొన్న శ్రీ వేంకటాద్రి నాయుడు పెద్దతండ్రి రామన్న పోషణలో పెరుగుతూ, 18 సంవత్సరముల ప్రాయమునాటికి సకల విద్యాపారంగతుడై రాజనీతి, ధనుర్విద్య అశ్వారోహణము, శత్రువంతోరము, దుష్టశిక్షణ ఆలయ నిర్మాణములాదానము, కళత్ర యోగము బ్రాహ్మణపూజ, వర్ణాశ్రమ ధర్మపాలనతో ఆంధ్రభోజుడు. శ్రీ కృష్ణ దేవరాయలను జ్ఞప్తికి తెచ్చినాడు.

1778 సంవత్సరం మే నెలలో, చంద్రగిరి పాటి జమీందారు శ్రీ చేవ వెంకయ్య గారి పుత్రిక వెట్టి మాంబను వరిణయమై ఒకమెయ దు ఒక కుమార్తెను పొందినారు. పుత్ర సంతాన శూన్యుడైన వాయుడు, చింతపల్లి వి చిత్రి అమరావతి పట్టణమును రాజధానిగా చేసుకొని అచ్చట 1791 లో ప్రవేశం చేశారు. ద్వితీయ భార్య అనుమతితో పార్వతమ్మను ద్వితీయ కళత్రముగా స్వీకరించారు సంవత్సరుడుడైన రామన్న మరణించారు 1788- శోభకృత్ మార్గశిర శు 15 బాడు పట్టాభిషిక్తుడైనాడు.

1788లో పట్టాభిషిక్తుడైన శ్రీ వాయుడు, బ్రిటిష్ వారివరమైన వందిగాము పరగణాను, నైజాంప్రభువుల ఆధీనములోగల చింతపల్లి వంటును వారికి పేటుగా స్వతంత్రపాలకుడై రాజ్య పాలన ప్రారంభించాడు అమేయమైన ఆత్మశక్తి. అచంచలమైన ధైర్యసాహసములు, అకుంఠితమైన శక్తి సామర్థ్యములతో, ప్రచురమైన ప్రజ్ఞాప్రాభవములతో, రాజనీతిధురంధరుడై ప్రజారంజకముగా పరిపాలన సాగించినాడు.

1790-92 సంవత్సరములలో దేశంలో మహాక్షామము విజృంభించి ప్రజలు అన్నార్తులై విలపించుచు దీనిని అదనుగా తీసుకొని దోపిడీలు దొంగతనాలు చెలరేగినవి. ఒకప్రక్క చెంచులవాండ్రు కల్లోలకారకులుకాగా, మరొక ప్రక్క దోపిడీముఠా ప్రజాకంటకముగా తయారుకాగా, వాయుడు దొంగలను తన సైన్యముతో రూపుమాపి చెంచులను మాయోపాయముతో మట్టుపెట్టి ప్రజామనోరంజకుడై వాడు సైజానవాలు నాయని ఈ సాహసకృత్యమునకు మెచ్చి అతడ వరహాలను బహుమానము. మదిరి, కంభంమెట్టు సీమలను జాగీర్లుగా నివదనుయిన్నూ, ఈయనకు "మాన్యమల్తాన్" (మన్న మల్తాను) అను బిరుదముతో సత్కరించి పంపినాడు 1791లో వాయుడు మాన్యమల్తా నయ్యెను.

1792 నాటికి శ్రీవాయునికి-అప్పటికి రాజ్యములో నవేశమైన మార్పులు వివాదములు-దాపాలు పుత్రికా మరణము-పుత్ర సంతానాభావము-చెంచుల వధ మొదలగు సమస్యలతో చిత్తశాంతి కరువగా, తిరుపతి యాత్ర సంకల్పించి. 1796 ఫిబ్రవరి 20 తేదీనాటికి స్వసంస్థానము చేరి చింతపల్లిలో కోటలో బ్రిటిష్ సైన్యపు టుసిపికి, కివిసి తాను అమరావతిలోనే నివాస ఏర్పాటులేసుకొన్నారు

1796 నుండి 1816 వరకు వాయుని జీవితములో మహారాజయోగము ఈ కాలములోనే వాయుడు చరిత్రలో శాశ్వతమైన కీర్తి సముపార్జన చేసుకొన్నాడ ఈ కాలములోనే వాయుడు 108 దేవాలయములను ప్రతిష్ఠ శాయు. శత గ్రామాలను అగ్రహారములుగా ధారాదత్తం చేశారు శ్రీ వాయ ని ఔదార్యమునకు, రసికతకు ఆధ్యాత్మిక చింతనకు ఆలవాలమైన అనేక ఘట్టములు ఈకాలము నే జరిగినవి అందు కొన్నింటిని మాత్రము ఉదహరిస్తున్నాము.

"అపుత్రస్య గతిర్నాస్తి" అన్న ఆర్యోక్తి నమసరించి వాయుడు

కలహాలకు కారణం ఇండియా యేనని భుటో ఆరోపణ

కరాచీ జనవరి 15

"ఇండియా కశ్మీరు పు చర్చలను ప్రోత్సహిస్తున్న ప్రతికి' పాకిస్తాన్ హిందూ మైనారిటీ వర్గాల హక్కులను శ్రేయస్సును పరిరక్షిం చగలదని పాక్ విదేశాంగ మంత్రి భుట్టో నిన్న ఇక్కడ అన్నారు.

నిన్న ఇక్కడ ఒక బహుమతి ప్రదానోత్సవ సభలో మాట్లాడుతూ శ్రీభుట్టో పై విధంగా అన్నారు

దేశ లో గా తిత్రదేశల పరిస్థితిని శాంతిపడడంలో పాకిస్తాన్ ప్రజలు చూపిన సహనం ప్రశంసనీయమైనదని భుట్టో అభినందనలు తెలిపారు

భుట్టో కలకత్తా కల్లోలాలను గురించి ప్రస్తావించారు కాని, తూర్పు పాకిస్తాన్ లో హిందువుల పట్ల జరిగిన అత్యాచారాలను గురించి ఆయన ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

ముస్లిం పాకిస్తాన్‌కు కమ్యూనిస్టు సంరక్షకుడు చైనా

డాన్ పత్రిక సంపాదకీయం

కరాచీ, జనవరి 15 (పి.టి.ఐ)

పొరుగున ఉన్న మిత్ర దేశంగా మారకమేకాక "హిందూ భారత్ నుండి తమను కాపాడే "సంరక్షకుడు" గా కూడా కమ్యూనిస్టు చైనాను పాకిస్తాన్ ప్రజలు పరిగణించడం ప్రారంభించారని డాన్ దినపత్రిక "డాన్" నిన్నటి సంపాదకీయంలో పేర్కొన్నది.

"భారత, పాకిస్తాన్ దేశాల మధ్య సంఘర్షణ తెలెత్తే వేళలో" అమెరికా పాకిస్తాన్ కంటే ఇండియాకు సహాయం చేయడమే సంభవమనికూడా "డాన్" తీర్మానం చెబుతున్నది.

కూర్చు పాకిస్తాన్‌లోని ఖుల్నాలో సంభవించినవి ఈ పత్రిక దృష్టిలో "స్వల్ప సంఘటనలు" అయితే "భారత దేశంలో అల్పసంఖ్యాక వర్గాన్ని ఉంచకోక కోస్తున్నారు" అని కూడా "డాన్" వ్యాఖ్యానించింది.

"ము సిములను హిందువులు చంపడానికి కారణం వారు ముస్లిములు కావడమే ముని మ్లిపట్ల భారత దేశ తీవ్ర ద్వేషంవల్ల పే అదేశ సైనికులం సమాదరణగా పరిగణి చవలసి వస్తున్నది." అని "డాన్" వ్యాఖ్యానించింది.

సందేశాలు పంపిన వారికి జాక్విలన్ కృతజ్ఞత

వాషింగ్టన్ జనవరి 15 (రాయిటర్)

కెన్నెడి హత్యపట్ల సంతాపం ప్రకటిస్తూ వివిధ దేశాలు పంపిన వారికి శ్రీమతి జాక్విలన్ కెన్నెడి నిన్న కృతజ్ఞత తెలిపారు

కెన్నెడి హత్యపట్ల సంతాపం ప్రకటిస్తూ వారు పంపిన సందేశాలు పంపారు

దేశవ్యాప్తంగా జరిగిన ప్రసారకార్యక్రమం లో ప్రసంగిస్తూ ఆమె ఇలా అన్నారు:

"నా భర్త పట్ల మీరు చూపిన ఆదరణ నాకు బలాన్నిచ్చింది. మీ సందేశాలు నాకు ధైర్యాన్ని ఇస్తున్నాయి. నా పిల్లలకు కూడా అవి శక్తినిస్తాయి. కెన్నెడి కార్యక్రమాలు కొనసాగుతాయని నేను నమ్ముతున్నాను."

"కెన్నెడి జోహార్లు సమర్పిస్తూ మీరు చూపిన ఆదరణను విస్మరించలేను"

కెన్నెడి హత్యపట్ల తరం ప్రసారకార్యక్రమం లో ఆమె ప్రసంగిస్తూ ఇదే తొలిసారి తన భర్త సోదరుడైన రాబర్ట్ కెన్నెడి కార్యాలయం నుండి ఆమె ప్రసంగించారు

"ఆయన పట్ల దేశ, విదేశ ప్రజలకు ఎటువంటి పక్షపాతాయ ఉన్నాగి తమ పిల్లలకే కాక భావితరాలవారికి తెలిపే నిమిత్త" ప్రతి స దేశాన్ని భద్రపరచవలసి ఉన్నదని ఆమె అన్నారు

కొంత కాలం పట్టినప్పటికీ "ఈ పంచేశాలు ఆ దినపట్టు ప్రతి బ్యాక్షిగా సమాధానాలు వ్రాయాలని ఆమె అభిలషిస్తున్నట్టు ఆమె తెలిపారు

వరంగల్ జిలా చేనేత కాంగ్రెస్ హాసల్ కమిటీల సమావేశం

వరంగల్ జనవరి 15

వరంగల్ జిల్లా చేనేత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిల్లా చేనేత హాస్టల్ కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ కూచనరాజ నేతృత్వం లో క్రిందివిధముగా పత్రికా ప్రకటన చేసారు

వరంగల్ జిల్లా చేనేత కాంగ్రెస్ మరియుజిల్లా చేనేత హాస్టల్ కమిటీల సంయుక్త సమావేశం ది 19.1.1964 ఆదివారం ఉదయం గం 10 లకు జిల్లా మంత్రి అధ్యక్షతన హనుమకొండ లో జరుగును, ఇదు సమావేశాదు కేంద్ర చేనేత సహకార సమితి అధ్యక్షులు లక్ష్మణశాస్త్రి గారు శాఖ మంత్రి శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ పాల్గొంటారు ఇ వుంద సభ్యులు చేనేత ప్రముఖులు యిందు సమావేశమునకు హాజరై జయప్రద మొనర్చగలందని కోరుచున్నాను.

27 ఏళ్ళ క్రితం పరారైన ఖైదీ లొంగుబాటు

పెయింట్ లూయిస్. (మిస్సౌరీ) జనవరి 15 (ఎ పి)

కన్నపిల్లలను సైత మారు పేరుతో మళ్ళ పరిచయ పెట్టడానికి మసాపక్ 27 సంవత్సరాలక్రిత జైలునుండి తప్పించుకు పోయిన ఖైదీ తనకు కానుగా నిన్న అధికారులకు లొంగిపోయాడు

పాంటియల్ పట్టణంలోని జిలి వాయిస్ సెంట్రల్ జైలునుండి 1937లో తాను తప్పించుకు పోయినట్టు జార్జి హాల్సన్ పోలీసు అధికారికి తెలిపాడు

ఆరు సంవత్సరాలు జైలులో గడిపిన అనంతరం తాను తప్పించుకుపోయినట్టు ఈ పాతఖైదీ పేర్కొన్నారు

జిలిహాయిన్ రహదారిపై ఐస్సును దోచుకొన్న నేరంపై హాల్సన్‌కు యావజ్జీవ జైలు శిక్ష విధించారు

జైలునుండి తప్పించుకుపోయిన పిమ్మట స్పాడ్ సాన్సన్ అనే పేరుతో సైన్యంలో చేరిదక్షిణవియత్నామ్ రణరంగంలో వీరోచిత గాయపడినవిధి నిర్వహించినందుకు పతకాలను సైతం పొందాడు.

యుద్ధానంతరం సైన్యం నుండి విడుదల పొంది వివాహం చేసుకొని సెయింట్ లూయిస్ సమీపంలోని బిడ్డి టౌన్ లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొన్నాడు

గత 27 సంవత్సరాలుగా తన జీవితం నిష్కళంకమనీ, అతడు అన్నాడు. ఇప్పుడు తాను ఇద్దరు పిల్లల తండ్రి అయి తేమారు పేరుతో పిల్లలను పెంచవలసిరావడం మనస్తాపం కలిగించిందనీ, అంతవరకు తన పూర్వజీవితం ఎరుగని భార్యకు నిజం చెప్పి వేళాపనీ అధికారులకు లొంగిపోయి శిక్ష పూర్తిగా అనుభవించడమే సముచితమని తాను ఉభయులు నిర్ణయించుకొన్నట్టు కూడా ఆ ఖైదీ తెలిపాడు

విద్యార్థులకు సరియైన కోర్సుల గురించి సలహా ఇవ్వడం అవసరం

ప్లానింగ్ కమిషన్ సభ్యుని సూచన

వారణాసి జనవరి 13 (పి టి ఐ)

దేశ లో ఉద్యోగావకాశములలో సంబంధగల విద్యాక్రమాన్ని నిర్ణయించుకోవటం లో విద్యార్థులకు సరియైన మార్గ చూపవలసిన వారు మిక్కిలి అవసరమని ప్లానింగ్ కమిషను సభ్యుడు డాక్టరు వి కె ఆర్ వి రావు, కేంద్ర కార్యాలయ ఉద్యోగులకు కేంద్ర మంత్రి శ్రీ జయసుఖ్ లాల్ హాతీ ఇవ్వాళ ఇక్కడ తెప్పారు

దేశ లో పారిశ్రామిక నిపుణుల కొరత ఏర్పడిన కాలం విశ్వవిద్యాలయాలలో విరుద్యోగ సమస్య తలెత్తిన వల్ల "దేశ అవసరములకు, సరిపడరాకు" సమస్య సమన్వయం కుదరట లేదనే అభిప్రాయం బోధకమౌతుందని శ్రీ హాతీ అన్నారు.

విశ్వవిద్యాలయ ఉద్యోగ పథకాలు మార్గదర్శకత్వ అవసరమని గురించి జరిగిన పరమ ఉన్నత భారతీయ సర్వాగోష్ఠిని శ్రీహాతీ ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు.

"విద్యార్థులు విశ్వవిద్యాలయంలో చేరేటప్పుడు వారికి నిర్దిష్టమైన వృత్తి ధ్యేయత్వంగానీ లేదా విద్యార్థులు తాము నిర్ణయించుకొనిన విద్యను పూర్తిగా అభ్యసించిన తరువాత లభించే ఉద్యోగావకాశములకు సంబంధించిన పరిజ్ఞానం గాని లేకపోవటం జరుగుతుంది" అని శ్రీహాతీ తెప్పారు.

ఏలూరులో మెడికల్ కాలేజీ స్థాపనావశ్యకత

శ్రీ కె. వి. గోపాలస్వామి నాయుడు సూచన

తాడేపల్లిగూడెం జనవరి 18 (ఎ ఎన్ ఎస్)

ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు పదవినుండి విరమణ చేసిన శ్రీ కె వి గోపాలస్వామి నాయుడు సమ్మానం చేశారు శ్రీ గోపాలస్వామి మాయుడు సమ్మానానికి సమాధానం చెప్తూ ఎర్రమ గోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరులో జనరల్ హాస్పిటల్ కు అనుసంధానం చేసిన ఒక వైద్య కళాశాలను నెలకొల్పటం అవసరమని మాటిచ్చారు.

రాబర్ట్ కెన్నెడీతో చర్చలకై సుకర్నో టోక్యో రాక

టోక్యో, జనవరి 15 రాయిటర్

అమెరికా అటార్నీ జనరల్ రాబర్ట్ కెన్నెడితో చర్చలు జరిపే నిమిత్తం ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో నేడు ఇక్కడకు వచ్చారు

జకార్తాలో వర్యటిస్తున్న ఆయన ఇక్కడకు వచ్చారు మలేసియాపై కెన్నెడీతో ఆయన చర్చలు జరపవచ్చు.

రేపు సాయంత్రానికి రాబర్ట్ కెన్నెడి ఇక్కడకు వస్తారు.

నియోన్ లైట్ల వినియోగంపై నిబంధనల సడలింపు

హైదరాబాద్ జనవరి17 (ఎ ఎన్ ఎస్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియోన్ లైట్ల వినియోగాన్ని గురించి ఇప్పటి వరకు అమలులోవున్న నిబంధనలు సడలిస్తూ, రాష్ట్రమంతటా నియోన్ లైట్లను రాత్రి గం 7.30 తరువాత కూడా ఉపయోగించటానికి అనుమతి చింద

గ్రామదాన గ్రామాలకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ జనవరి 15

కేంద్రప్రభుత్వ ప్రత్యేక పథకం క్రింద గ్రామదాన గ్రామాలకు ఏయే సంస్థల ద్వారా ఏయే పద్ధతులలో ఆర్థిక సహాయం అందజేసేదీ కేంద్ర సమాజాభివృద్ధి సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ వివరి చడం జరిగింది.

ప్రభుత్వ తీసుకున్న ఇటీవలి నిర్ణయం ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బువసూళ్ళు ముందుగా అవ్వలబెలింపుల విషయంలో బాధ్యత స్వీకరించడానికి ఇష్టపడిన పక్షంలో ఆ ప్రాంత లోని కేంద్రసహకార బ్యాంకుల ద్వారా స్థానిక పరిస్థితులను బట్టి ఆ గ్రామాలలోని సహకార సంఘాలకు అనగా సేవా సహకార సంఘాలకూ, సహకార వ్యవసాయ సంఘాలకు ఆర్థిక సహాయం అందచెయ్యవచ్చును కేంద్ర సహకార బ్యాంకులు ఈ బాధ్యత స్వీకరించి ఇష్టపడని పక్షంలో రాష్ట్రప్రభుత్వాలు ప్రాథమిక సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చెయ్యవచ్చును గ్రామదాన పట్టం అమలులోకి వచ్చి గ్రామసభలు ఏర్పాటైన అపాము రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో సహకార సంఘాలు ఏర్పాటు చెయ్యవలసిన అవసరం లేకుండా రాష్ట్రప్రభుత్వాలు ఎలా యైతేగా ఆయా గ్రామసభలకు ఇట్టి ఆర్థిక సహాయము అందచెయ్యవచ్చును రాష్ట్ర ప్రభుత్వాలకు బదులుగా తమ్మిచిన సందర్భాలలో ఆర్థిక సహాయం ఆయా రాష్ట్ర ప్రభుత్వ వ్యవహాయ రిజిస్ట్రేషన్ శాఖల ద్వారా అందచెయ్యవచ్చును

గ్రామదాన గ్రామాలు, భూదాన ప్రాంతాల అభివృద్ధికి నిధి కేటాయించిన సమస్యలపై చర్చలనిమిత్తం ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకొన్నారు గ్రామదాన గ్రామాల అభివృద్ధినిమిత్తం ఒక కోటి రూపాయలు కేటాయించారు.

వ్యాసరచన పోటీఫలితాలు

అనంతపురం జనవరి 15

శ్రీ కోనసీమను అభివృద్ధి సంఘము వారు ఆంధ్ర ప్రదేశ్ లోని అన్నికళాశాలల విద్యార్థులమధ్య జరిపిన "భారత దేశమున దలి నౌకారడడ" అను వ్యాసరచన పోటీల యొక్క ఫలితములు ప్రకటి చబడినవి

మొదటి బహుమతి రు 500లు శ్రీపి శ్రీ మన్నారాయణ పి ఆర్ వర్మ మెంటు కాలేజి కాకినాడ

రెండవ బహుమతి (రు 4 లు) శ్రీ ప్రకాశ్ శివరామన్ లయోలా వర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి, హైదరాబాద్.

లారీ ఢీకొని వృద్ధురాలి మృతి, ముగ్గురికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్ జనవరి 15

ఇక్కడి మోడాబజారువద ఒక లారీ కొత్తమదిని ఢీకొంగా ఒక వృద్ధురాలు పెటసి మాణి చిది మరో ముగ్గురికి గాయాలు తగిలాయి

పోలీసులు వెంటనే ఆంధ్రదేశానికివచ్చి లారీ డ్రైవరును అరెస్టుచేశారు గాయపడిన వారిని స్థానిక ఎమ్ జి ఎమ్. ఆస్పత్రిలో చేర్చారు పోలీసులు వంచనామాజరిపి కేసును పరిశోధిస్తున్నారు



పౌర ప్రభుత్వానికి సైన్యం తోడ్పాటు

సైనిక దినోత్సవ రేడియో ప్రసంగంలో జనరల్ చౌదరి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 15

భారత సైన్యం సిబ్బంది ప్రధానాధికారి జనరల్ జె ఎన్ చౌదరి, ఈ సాయంకాలం రేడియో ద్వారా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, మన దేశ పరిహద్దులను పరిరక్షించడం, అవసరమైన సందర్భంలో పౌర ప్రభుత్వానికి సహాయపడటం—భారత సైన్యం ఈ రెండు కార్యక్రమాలూ నిర్వహిస్తున్నదన్నారు.

"నేను మిమ్మల్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఈ సమయంలో గూడా, భారత సైనికులు పౌర అధికారులకు సహాయంగా శాంతిభద్రతల విధులలో కావలా విధులనునిర్వహిస్తున్నారు"అనిక్రోన్నారు

సైనిక దినోత్సవ సందర్భంగా ముప్పు టిస్తూ, భూసేవ సిబ్బంది ప్రధాని స్వాతంత్ర్య సమరోత్సవ సంతరం దేశంలో పౌరులూ, సైనికులు మధ్య నున్న అడ్డంకులు పూర్తిగా అంతరించిపోయాయని పేర్కొన్నారు. "మీలో పతి ఒక్కరూ మీ ప్రాంతంలోని సైనికులతో స్నేహం చేయాలని నేను కోరుతున్నాను" అని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు

హిమపూరితమై, ఎముకలు కొరికే చలిలో నిండుగుడే పరిహద్దులను దర్శిస్తున్న సైనికులపై పే ఈరోజు తన భావాలు

కాశ్మీర్ ప్రజలకు పి.యస్.పి కార్యదర్శి అభినందన

న్యూఢిల్లీ జనవరి 15 (పి.టి ఐ)

హజరత్ బాల్ దర్గా నుండి మహమ్మదీ ప్రవక్త పవిత్ర కేశం—మాయ మైపోయిన కారణంగా ఏర్పడిన కల్లోలిత వాతావరణంలో ఎంతగా కష్టించి పనిచేశారనే విషయం గురించి కాశ్మీర్ ప్రజలు ఎంతో మెచ్చుకొన్నారని, దేశభక్తిని లౌకికత్వాన్ని ప్రదర్శించినందుకు ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ బేంధానీన్ తమ అభినందనలు ప్రకటించారు అత్యంత కీలక ప్రాధాన్యతగల ఈ ప్రాంతంలో సత్వరమే మామూలుపరిస్థితులను పునరుద్ధరించ జేయాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు

ఘాస్‌మండి రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు

సికిందరాబాద్ జనవరి 15

ఘాస్‌మండి రిక్రియేషన్ క్లబ్ వార్షిక సమావేశం ఈనెల 14వక్లబ్ కార్యాలయం లో జరిగింది. సంస్థ కార్యదర్శి వార్షిక నివేదికను సమావేశానికి సమర్పించిన తర్వాత రిక్రియేషన్ క్లబ్‌కు జరిగిన ఎన్నికలలో సంస్థ మాజీ కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు:

ప్రధాన సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు యం ఎస్. విశ్వనాథం హ్యారీ ఫిలిప్స్, కోశాధికారి: శ్రీ కె సత్యనారాయణ. సభ్యులు: శ్రీ పి రామస్వామి. సభ్యులు:- శ్రీయుతులు కె జవార్దనరావు. ఎ పి పద్మనాభన్, వి వి రవీందర్, వి దేవేందర్. పి. వి నరసింహా.

విదేశ యాత్రకు వెళ్ళదలచిన విద్యార్థుల స్వదేశ జాబితా

(ఆంధ్రభూమి విలేకరి)

న్యూఢిల్లీ జనవరి 15

ఇండియా ఫౌండేషన్ తరపున ఉన్నత విద్యకై అమెరికా పంపనున్నారు జరిగిన ఒక ఇంటర్వ్యూలో మహారాష్ట్రనుండి వచ్చిన ఒక అభ్యర్థి గోవా ధువగర్ ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నదని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాడు ఆ అభ్యర్థి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు

ఈ ఇంటర్వ్యూ జరిగిన సమయంలో భారతజాతీయ కాంగ్రెస్ సమావేశాలు గోవాధువగర్ లో జరుగుతుండడ అందరకూ తెలిసినదే.

మద్యనిషేధం తొలగించాలనివాలంటీర్ల ప్రదర్శనలు

తాడేపల్లిగూడెం, జనవరి 18 (ఎ ఎన్.ఎస్)

పలూరు నుండి కొందరు వాలంటీరు పై కిళ్ళ మీద బయలుదేరి నిజాదాలు ప్రాసిన అట్టలతో పర్యటన చేస్తున్నారు మద్యనిషేధం రద్దుచేయాలని, బంజరు భూములు పేదప్రజలకు పంపిణీ చేయాలని, అదనపు భూమిశిస్తులు తొలగించాలని కోరుతూ వారు ప్రచార పర్యటన జరుపుతున్నారు.

రవీంద్రభారతిలో నవరంగ్ సంక్రాంతి వినోద కార్యక్రమం

హైదరాబాదు జనవరి 18 (ఎ ఎన్.ఎస్)

బాల సృజనాత్మక ప్రతిభా వికాసం అభివర్ధనం కావడానికి అనువైన వాతావరణం కల్పించవలసిన బాధ్యత సమాజపైన ప్రభుత్వంపైన ఉన్నదన్న అభిప్రాయాన్ని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ఇక్కడ వ్యక్తం చేశారు.

ఆంధ్ర బాలానందసంఘం ద్వారా న్యాయపతి రాఘవరావు దంపతులు బహుకాలంగా మల్కాజిగిరి హైదరాబాద్ నగరంలో చేస్తున్నకృషి ప్రధాన న్యాయమూర్తి ప్రశంసించారు

